www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

"సర్కారు భూమిలో నీటి దందా!"



3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 01 | శనివారం | 26 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

# పాకిస్తానీలు వెంటనే దేశం వదిలి

- ☐ 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించిన.. తెలంగాణ డీజీపీ ఆదేశాలు
- ☐ ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాము' అని స్పష్టం



# వెళ్లిపోవాలి

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. సాధారణ వీసాలు ఉన్న వారు ఏప్రిల్ 27వ తేదీ లోగా ఇండియా వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది.

తొలిఅడుగు, హైదరాబాద్ : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో తెలంగాణ డీజీపీ జితేందర్ అప్రమత్తం అయ్యారు. హైదరాబాద్‌లో దాదాపు 200 పైచిలుకు పాకిస్తానీలు ఉన్నారని సమాచారం అందడంతో హైఅలర్ట్ ప్రకటించారు. తక్షణమే తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే భారత్‌ను వదిలి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ తర్వాత వీసాలు రద్దు చేస్తామని.. ఆలోపే వెళ్లిపోవాలని ఆదేశించారు. మెడికల్ వీసా దారులకు ఈనెల 29వ తేదీ వరకూ అవకాశం ఇస్తామని.. ఆ తర్వాత క్షణం కూడా ఇక్కడ ఉండటానికి వీల్లేదని కఠిన ఆదేశాలు జారీ చేశారు. అక్రమంగా తెలంగాణలో ఉండాలనుకుంటే ఊరుకునేది లేదని.. జల్లెడ పట్టి బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఈనెల 30 వరకు అటారి వాఘు బార్డర్ ఓపెన్ ఉంటుంది.. హైదరాబాద్2లో 208 మంది పాకిస్తానీయులు ఉన్నారు.. హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయులపై నిఘా పెట్టామని డీజీపీ జితేందర్ రెడ్డి తెలిపారు. అంతకు ముందు.. పాకిస్తా నీయులు 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రా ల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. తొలుత

2



## సిక్కింలో విరిగిపడిన భారీ కొండచరియలు

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఈశాన్య భారతదేశంలోని ఉత్తర సిక్కింలో ప్రకృతి వైపరీత్యం కారణంగా పెద్ద సంఖ్యలో పర్యాటకులు చిక్కుకుపోయారు. మున్షితాంగ్ ప్రాంతంలోని లాచెన్-చుంగ్‌తాంగ్ రోడ్డు, లెమా/బాబ్ వద్ద గురువారం భారీ

2

## భారత్ ముందు నాలుగు మిలిటరీ ఆప్షన్‌లు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : మూడు రోజుల క్రితం పహల్గాం లో జరిగిన ఉగ్రదాడి తో భారత్ ఉలిక్కి పడింది. ఈ దాడిలో 26 మంది అమాయాక పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై ప్రతీకారంతో రగిలిపోతోంది. ఈ క్రూరమైన దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్ పై

2

## ఈ విషయంలో మోదీకి మద్దతు తెలుపుతున్నా



తొలిఅడుగు, హైదరాబాద్ : ఉగ్రవాదంపై పోరులో యావత్ భారతదేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అండగా ఉంటుందని, పాకిస్థాన్‌పై ఎలాంటి చర్యలు తీసుకున్నా మోదీకి మద్దతు ఇస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు,

2

## ఆరోగ్యమే బాగాలేదు

**రిటైర్ అయి మళ్లీ ఎందుకు ఆ పోస్టు? ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ విచారణలో వాడీవేడి వాదనలు!**






తొలిఅడుగు, హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టులో వాడీవేడిగా వాదనలు సాగాయి. ప్రభాకర్ రావ్ తరపున న్యాయవాది సురేందర్ రావ్ వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావును నిందితుడిగా చేర్చక ముందే ఆయనపై జారీ

2

## తిరుమలలో భద్రత మరింత కట్టుదిట్టం



తొలిఅడుగు, తిరుమల : కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం హెచ్చరికల మేరకు తిరుమలలో భద్రతను మరింత పటిష్టం చేశారు. తిరుమల పోలీసు, విజిలెన్స్, ఆక్టోపస్ బలగాలు ఈ సందర్భంగా గురువారం మాక్ డ్రిల్‌ను నిర్వహించాయి. ఉగ్రవాదులు దాడులకు పాల్పడితే పౌరులు, భక్తులను కాపాడేందుకు ముందస్తుగా మాక్ డ్రిల్‌ను నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. అలిపిరి తనిఖీ కేంద్రంతో పాటు

2

## పహల్గామ్ ఉగ్రదాడి... కీలక నిర్ణయం తీసుకున్న ఎల్ఐసీ

తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు, వారికి భరోసా కల్పించేందుకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ముందుకు వచ్చింది. మృతుల డెత్

2




## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది.

2



## కుప్పకూలిన పాక్ స్టాక్ మార్కెట్

- ☐ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు
- ☐ పాక్ ఆర్థిక సవాళ్లు, ఐఎంఎఫ్ అంచనాల కోతతో మరింత ఒత్తిడి

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ భారీ నష్టాలను చవిచూస్తోంది. అంతేకాకుండా, శుక్రవారం పీఎస్ఎక్స్ అధికారిక వెబ్‌సైట్ కూడా సాంకేతిక కారణాలతో తాత్కాలికంగా నిలిచిపోయింది. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడి, అనంతరం భారత్ తీసుకున్న కఠిన ప్రతిస్పందన చర్యల నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

నిన్న గురువారం నాడు ట్రేడింగ్ ప్రారంభమైన కేవలం ఐదు నిమిషాల్లోనే పీఎస్ఎక్స్ కీలక సూచీ

2




## మావోయిస్టులపై ఉక్కుపాదం

**ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో మావోయిస్టులపై అతిపెద్ద ఆపరేషన్**



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్:
ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా భద్రతా బలగాలు అతిపెద్ద ఆపరేషన్ చేపట్టాయి. కర్రెగుట్ట, నాడ్‌పల్లి, పూజారి కాంకేర్ అటవీ ప్రాంతాల్లోని 'మావోయిస్టు బెటాలియన్ నెం.1' స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ కొనసాగుతోంది. సుమారు 10,000 మంది ఎలైట్ కమాండోలు ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. ఛత్తీస్‌గఢ్ డీఆర్జీ, తెలంగాణ గ్రేహౌండ్స్, మహారాష్ట్ర సి-60 బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ప్రధాన స్థావరాన్ని చుట్టుముట్టాయి. మావోయిస్టు కీలక కమాండర్లు హిడ్మా, దామోదర్, దేవా, వికాస్‌లతో పాటు వందలాది మంది

2

## కుప్పకూలిన పాక్ స్టాక్ మార్కెట్

మొదటిపేజీ తరువాయి

కేఎస్ఈ–100 ఏకంగా 2.12 శాతం (2,485.85 పాయింట్లు) పతనమై 114,740.29 వద్దకు చేరింది. అంతకుముందు బుధవారం కూడా మార్కెట్ భారీగా నష్టపోయింది. దీంతో రెండు రోజుల్లోనే సూచీ దాదాపు 2,500 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఈ నష్టాల పరంపర కొనసాగుతుండగానే, శుక్రవారం ఉదయం పీఎస్ఎక్స్ వెబ్‌సైట్ "త్వరలో అందుబాటులోకి వస్తాము అనే సందేశంతో ఆఫ్‌లైన్‌లోకి వెళ్లింది. వెబ్‌సైట్ ఎందుకు డౌన్ అయిందనే దానిపై గానీ, ఎప్పుడు పునరుద్ధరిస్తారనే దానిపై గానీ పీఎస్ఎక్స్ నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన వెలువడలేదు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, వాఘా–అటారీ సరిహద్దు వద్ద వాణిజ్యాన్ని మూసివేయడం, సార్క్ వీసా మినహాయింపులను రద్దు చేయడం వంటి కఠిన చర్యలను ప్రకటించింది. దీనికి తోడు పాకిస్థాన్ కూడా తమ గగనతలాన్ని భారత విమానాలకు మూసివేస్తున్నట్లు గురువారం ప్రకటించింది. ఇప్పటికే ఆర్థిక సవాళ్లతో సతమతమవుతున్న పాకిస్థాన్‌కు, అంతర్జాతీయ ద్రవ్య నిధి వృద్ధి రేటు అంచనాలను ఈ ఆర్థిక సంవత్సరానికి 2.6 శాతానికి తగ్గించడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఈ వరుస పరిణామాలు పెట్టుబడిదారులలో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి.

## సిక్కింలో విరిగిపడిన భారీ కొండచరియలు

మొదటిపేజీ తరువాయి

కొండచరియలు విరిగిపడ్డాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ విపత్తు సంభవించింది. గాంగ్టక్ నుండి చుంగ్తాంగ్ వరకూ సుమారు 100 కి.మీ. ప్రాంతంలో నిరంతర వర్షాలు కురుస్తున్నందున పరిస్థితి మరింత దిగజారింది. దీంతో ఆయా ప్రాంతాలకు సందర్శకులకు అనుమతిని రద్దు చేశారు అధికారులు. కొండచరియలు విరిగిపడిన ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 1,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారని పోలీసు అధికారులు ధృవీకరించారు. కఠినమైన వాతావరణ పరిస్థితులు, కొండచరియలు విరిగిపడటం వల్ల చుంగ్‌థాంగ్‌లో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు 200 పర్యాటక వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అధికారులు ప్రయాణికులను సమీపంలోని గురుద్వారాకు తరలించి బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు ఉత్తర సిక్కింకు పర్యాటకులను పంపవద్దని అధికారులు అన్ని టూర్ ఆపరేటర్లను ఆదేశించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పరిస్థితులు మెరుగుపడే వరకు సందర్శకులు, స్థానికులు నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## తిరుమలలో భద్రత మరింత కట్టుదిట్టం

మొదటిపేజీ తరువాయి

ఘాట్ రోడ్లలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కొండపైకి పంపిస్తున్నారు. తిరుమల ఆలయ పరిసరాల్లో ప్రత్యేక భద్రతను పెంచారు. మంగళవారం మధ్యాహ్నం పహల్గాంలో ముష్కరులు దాడులు జరిపి 27 మంది పర్యాటకులను కిరాతకంగా చంపి, మరికొంత మందిని తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే.

## పాకిస్తానీలు వెంటనే దేశం వదిలి వెళ్లిపోవాలి

గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్తానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్తానీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలు కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

మొదటిపేజీ తరువాయి




# మావోయిస్టులపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టులు ఈ దిగ్బంధంలో చిక్కుకు న్నారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. మావోయిస్టులకు 'లొంగిపోవడం లేదా మరణించడం' తప్ప మరో మార్గం లేని పరిస్థితి ఏర్పడిందని బలగాలు పేర్కొన్నాయి. గత 72 గంటలుగా భద్రతా బలగాలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ముందుకు సాగుతున్నాయి. మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు, స్పైపర్ల దాడులను తప్పించుకుంటూ కొండ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. మావోయిస్టుల ఆహారం, నీటి సరఫరా మార్గాలను బలగాలు పూర్తిగా నియంత్రణలోకి తీసుకున్నాయని, దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం. ఇప్పటికే జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మరణించినట్లు తెలుస్తోంది. ఆకాశంలో హెలికాప్టర్లు, డ్రోన్లు నిఘా ఉంచగా, భూమిపై బలగాలు ముందుకు సాగుతున్నాయి. కర్రెగుట్ట కొండలను వందలాది ఐఈడీలతో నింపేశామని, గ్రామస్తులు అటువైపు రావొద్దని మావోయిస్టు శాంత పేరుతో ఓ లేఖ విడుదలైంది. అయినా బలగాలు వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ శర్మ, ఏడీజీ వివేకానంద సిన్హా, సీఆర్పీఎఫ్ ఐజీ రాకేష్ అగర్వాల్, బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ ఈ ఆపరేషన్‌ను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. గత రెండేళ్లలో ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు 300 మందికి పైగా మావోయిస్టులను మట్టుబెట్టాయి. కేవలం 2024లో 163 మంది, 2025 మొదటి మూడు నెలల్లోనే 142 మంది మావోయిస్టులు వివిధ ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఈ తీవ్రస్థాయి ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి.

## భారత్ ముందు నాలుగు మిలిటరీ ఆప్షన్‌లు

దౌత్యపరమైన ఒత్తిడి పెంచింది. భవిష్యత్తులో ఆర్థికంగా కోలుకోకుండా చేసేందుకు సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపేసింది. ఇక పహల్గాంలో నరమేధం సృష్టించిన ఉగ్రవాదులను వదిలిపెట్టకూడదని, వాళ్లకు ధీటైన జవాబు ఇవ్వాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎలా ప్రతీకారం తీర్చుకోంటారన్నది చర్చనీయాంశంగా మారింది. భారత ప్రభుత్వం మాత్రం సైనిక చర్య అంశంపై గుంభనంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి అడుగు వేయబోతుందనే విషయంలో నిపుణులు తమతమ అంచనాలను వెల్లడిస్తున్నారు. మొత్తానికి భారత్ ఎదుట నాలుగు మిలిటరీ ఆప్షన్లు ఉన్నట్లు చెబుతున్నారు. ఆ నాలుగు ఆప్షన్‌లు ఏమిటో ఇప్పుడు చూద్దాం..

**– రఫేల్, మిరాజ్‌లను రంగంలోకి దింపడం..**

ప్రస్తుతం వాయుసేనలో అత్యాధునిక ఫైటర్ జెట్లు అయిన రఫేల్, మిరాజ్ విమానాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించి పాకిస్థాన్‌లోని కీలక స్థావరాలపై దాడులు చేయడం ఇండియన్ మిలిటరీ ముందున్న మొదటి ఆప్షన్. అదే సమయంలో బాలాకోట్‌పై దాడి అనంతర అనుభవాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ప్రత్యర్థుల రక్షణ వలయాన్ని ఛేదించే సామర్థ్యాలు రఫేల్, మిరాజ్‌లకు ఉన్నాయి. అయితే ఈ ఆప్షన్‌ను ఎంచుకుంటే అంతర్జాతీయ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉండాలి.

**– లైన్ ఆఫ్ కంట్రోల్‌ను దాటి..**

సిమ్లా ఒప్పందాన్ని పక్కన పెడతామని తాజాగా పాకిస్థాన్ బెదిరించింది. ఆ ప్రకారం చూస్తే ఆ దేశం నియంత్రణ రేఖను గుర్తించనట్లు అవుతుంది. దాంతో భారత్‌కు దూకుడుగా ఆపరేషన్లు చేపట్టే అవకాశం లభిస్తుంది. ఇటీవల ఎల్ఓసీ వద్ద పాకిస్థాన్ జరిపిన ఉల్లంఘనలను భారత్ కారణంగా చూపవచ్చు. ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఆపరేషన్లు చేపట్టవచ్చు. ఇది భారత్ ముందున్న మరో ఆప్షన్‌గా చెప్పవచ్చు. కాకపోతే అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితులు భారత దళాలకు సవాల్‌గా మారుతాయి.

## ఈ విషయంలో మోదీకి మద్దతు తెలుపుతున్నా: రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. 1971లో పాకిస్థాన్‌కు ఇందిరాగాంధీ గట్టిగా బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీని వాజ్‌పేయి దుర్గామాతతో పోల్చారని తెలిపారు. మనం మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలని, పీవోకేను భారత్‌లో కలపాలని అన్నారు. ఇందిరాగాంధీని గుర్తు చేసుకొని పాక్‌కు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పాలని అన్నారు. అభివృద్ధి పథంలో నడుస్తున్న మనదేశంపై ఉగ్రదాడి జరిగిందని, ఉగ్రదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. "140 కోట్ల మంది భారతీయులు రాజకీయాలకు, పార్టీ సిద్ధాంతాలకు అతీతంగా అందరం ఒక్కటై తీవ్రవాదంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, అందరినీ ఆహ్వానించింది. భారత ప్రభుత్వానికి అండగా నిలబడాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి చర్యకు మద్దతుగా నిలబడాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం" అని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది భావోద్వేగ సందర్భం. ఇలాంటి సమయంలో మనమంతా ఏకమై భారత సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందరం ఏకమై తీవ్రవాదాన్ని అంతమొందించి ప్రపంచానికి ఆదర్శంగా నిలబడాల్సిన సందర్భం ఇది. మన దేశం మీద జరిగే దాడులను తిప్పికొట్టేందుకు, కుట్రలు పన్నిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది. ఉగ్రదాడిలో మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉండాలి. ఆ కుటుంబాలకు మనోధైర్యం ఇవ్వాలి" అని అన్నారు.

## ఆరోగ్యమే బాగాలేదు

మొదటిపేజీ తరువాయి

చేశారని కోర్టుకు వివరించారు. 2023 డిసెంబర్ 4న సాయంత్రం 4 గంటలకు ప్రభాకర్ రావు తన చీఫ్ పోస్ట్ కు రాజీనామా చేశారని, ఆయన రిజైన్ చేసిన తరువాత ఆదేశాలను స్టాఫ్ ఎలా పాటిస్తారని ప్రశ్నించారు. 2023 డిసెంబర్ 2న రివ్యూ కమిటీ ఇచ్చిన ఆదేశాల ప్రకారమే ట్యాపింగ్ చేసిన ఆధారాలను ధ్వంసం చేశారన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి రివ్యూ కమిటీ భేటీ అయి ట్యాపింగ్ డీటెయిల్స్ నిర్వీర్యం చేసేలా ఆదేశాలిస్తుందని కోర్టుకు వివరించారు సురేందర్ రావు. హైకోర్టు జడ్జిల ఫోన్లు ట్యాప్ చేశారనేది పూర్తిగా అవాస్తవమని వాదనలు వినిపించారు. తన క్లైయింట్ ప్రభాకర్ రావు రాష్ట్రానికి ఎంతో సేవ చేశారని, ఎన్నో మెడల్స్ సంపాదించారని చెప్పారు. ఇప్పుడు ప్రభాకర్ రావు వయసు 64 ఏళ్లని, ఈ వయసులో ఆయనకు ఇలాంటి ట్రీట్మెంట్ ఇస్తారా? అని అడిగారు. ప్రభుత్వం తరపున సిద్ధార్థ్ లూత్రా వాదనలు వినిపిస్తూ.. ఎన్ని మెడల్స్ వచ్చినా అధికార దుర్వినియోగానికి పాల్పడితే శిక్షకు అర్హులే అన్నారు. ఒకవేళ ప్రభాకర్ రావుకు ఆరోగ్యం బాగా లేకుంటే, క్యాన్సర్ పేషెంట్ అయితే రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా మళ్లీ ఎందుకు %ఆ×డీ% పోస్టులో రీ జాయిన్ అయ్యాడని ప్రశ్నించారు. చేసిన తప్పులకు ఆరోగ్యాన్ని అడ్డం పెట్టుకుని తప్పించుకోవాలని చూస్తున్నారని కోర్టుకు వివరించారు. ఆరోగ్యం సహకరించుకుంటే నేరుగా అమెరికాకి వెళ్లకుండా తిరుపతి, చెన్నై మీదుగా అమెరికాకు వెళ్లాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది హైకోర్టు.

## పహల్గామ్ ఉగ్రదాడి... కీలక నిర్ణయం తీసుకున్న ఎల్ఐసీ

క్లెయిమ్‌లను వేగంగా, సులభతరంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ దుర్ఘటన పట్ల ఎల్ఐసీ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. "పహల్గామ్ లో అమాయక పౌరుల మరణం పట్ల తీవ్రంగా చింతిస్తున్నాం. మరణించిన వారి డెత్ క్లెయిమ్‌లను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి, బాధిత కుటుంబాలకు అండగా నిలవడానికి ప్రత్యేక రాయితీలు ప్రకటిస్తున్నాం" అని ఎల్ఐసీ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ సిద్ధార్థ మొహంతి 'ఎక్స్' ఖాతా ద్వారా తెలిపారు. దుఃఖంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలబడతామని ఆయన భరోసా ఇచ్చారు. ఎల్ఐసీ ప్రకటించిన దాని ప్రకారం, డెత్ క్లెయిమ్ ప్రక్రియ పూర్తిగా ఆఫ్‌లైన్‌లో జరుగుతుంది. క్లెయిమ్ చేయాలనుకునే నామినీలు, పాలసీదారు మరణానికి సంబంధించిన అవసరమైన పత్రాలతో, పాలసీని జారీ చేసిన ఎల్ఐసీ బ్రాంచ్‌ను నేరుగా సంప్రదించాల్సి ఉంటుంది. పాలసీ ప్రీమియంలు సక్రమంగా చెల్లిస్తూ, పాలసీ యాక్టివ్‌గా ఉన్నట్లయితే లేదా గ్రేస్ పీరియడ్‌లోపు మరణం సంభవించినట్లయితే, క్లెయిమ్ సెటిల్‌మెంట్‌కు అర్హత ఉంటుందని ఎల్ఐసీ తెలిపింది. అవసరమైన పత్రాలను పరిశీలించిన అనంతరం, ఎల్ఐసీ క్లెయిమ్ మొత్తాన్ని త్వరితగతిన పరిష్కరిస్తుంది.

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి

నాంపల్లి ఎక్సైజ్ కోర్టులో కేసు విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి రేవంత్ రెడ్డికి న్యాయస్థానం మినహాయింపు ఇచ్చింది. సీఎం హోదాలో బిజీగా ఉండే రేవంత్ రెడ్డి ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరు కాలేరని హైకోర్టు స్పష్టం చేసింది. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తుందని గతంలో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. సీఎం కామెంట్‌పై ఎక్సైజ్ కోర్టులో విచారణ జరిగింది. క్వాష్ చేయాలంటూ హైకోర్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ్రయించారు. ఈ విచారణ జూన్ 12వ తేదీకు రాష్ట్ర హైకోర్టు వాయిదా వేసింది. కాగా, మే 4వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి కొత్తగూడెంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో బీజేపీ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తుందని అన్నారు. రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే ప్రజాప్రతినిధుల కోర్టులో నాలుగుసార్లు ఈ కేసు వాయిదా పడింది. దీంతో కాసం వెంకటేశ్వర్లు హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి ఈ పిటిషన్‌ను కొట్టేసి నాంపల్లిలోని ప్రత్యేక కోర్టు ఫిర్యాదును పరిశీలించి, న్యాయం చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# “సర్కారు భూమిలో నీటి దందా!”

- కంచె కట్.. బోర్లు సెటప్! ప్రభుత్వ భూమిలో నీటి మాఫియా
- బోర్లు వేసి బురదతో చేతులు తడుపుకుంటున్న అధికారులు
- పుష్కలంగా హెచ్ ఎం డి ఏ మరియు రెవిన్యూ అధికారుల అండ
- పిర్యాదు ఇచ్చిన పట్టించుకొని అధికారులు మతలాబెంటో
- గడిచిన రెండు రోజులలో పలుమార్లు పిర్యాదులు
- ఈ దందా లో ఎవరి వాటా ఎంత..?

తొలిఅడుగు మియాపూర్ : ప్రకృతి వనరు అయిన మంచి నీళ్లు ఇప్పుడు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. అక్రమ సంపాదనే ధ్యేయంగా మంచినీళ్ల దందాను సాగిస్తున్నారు. ఎప్పుడూ రద్దీగా ఉండే మియాపూర్ చందానగర్ ఏరియాతో పాటు ఆయా ప్రాంతాల్లో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. పోటీపడి మరీ బోరు తవ్వకాలు చేపడుతూ తాగునీటిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పీజేఆర్ లేఔట్ ప్రాంతంతో పాటు ఆయా ఏరియాలో రోజు రోజుకు తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొంటుంది. ఓ వైపు రోజు రోజుకు ఎండలు మండిపోవడం... మరో వైపు బోర్లు వట్టిపోవడంతో ఇంటి అవసరాల కోసం వాడకానికి నీటి తిప్పలు తప్పడం




లేదు. రోజు రోజుకు నగరం రద్దీగా మారడంతో నీటి సరఫరా కూడా ఎక్కువవైంది. దీంతో ప్రజలకు నీరు సరిపడినంత అందకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ట్యాంకర్ల ను ఆశ్రయించక తప్పడం లేదు. ఏ కాలంలో అయినా ట్యాంకర్లకు మంచి గిరాకీ ఉంటుంది. అయితే ప్రస్తుతం వేసవి కాలం కావడం.. నీటి ఇబ్బందులు పెరగడంతో పాటు అవసరాలు పెరిగాయి. దీంతో ఇదే అదునుగా చేసుకొని ట్యాంకర్ వ్యాపారులు నీటిని తోడేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ప్రజల అవసరం వారికి ఆర్థిక వనరుగా మారిపోయింది. దీంతో పెద్ద ఎత్తున ట్యాంకర్లతో వ్యాపారం సాగిస్తున్నారు. మియాపూర్ లోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 101 ఈ మధ్యకాలంలో పలు మార్లు చర్చుంశనీయంగా మారింది ఒకవైపు భూ అక్రమానలు జరుగుతున్నాయంటే మరో వైపు అక్రమార్కులు నీటి దందాకు తెరలిపారు. రెవిన్యూ అధికారులు కాపాడలేకపోతున్నారని హెచ్ ఎం డి ఏ అధికారులకు అప్పజేబితే వాళ్ళు మామూళ్ళ మత్తులో పడి ఫెనిషింగ్ కట్ చేసిన వరుస బోర్లు వేసిన ఉదయం నుండి సాయంతం వరకు సుమారుగా 120 నుండి 150 సార్లు ట్యాంకర్ లు తిరుగుతున్నా పట్టించుకున్న పాపానపోలేదు. ఈ భూమిలో అక్రమంగా బోర్లు వేయడంతో పాటు, నీటిని వేలాది లీటర్లుగా బయటకు అమ్ముతూ, సుమారుగా ప్రతి రోజు లక్ష నుండి రెండు లక్షలు దందా చేసున్నారు. మరి ఈ దందాలో హెచ్ ఎం డి ఏ వాటా ఎంత..? రెవిన్యూ అధికారుల వాటా ఎంత..?

### కంచె కట్%ా% బోర్లు సెటప్!

భూగర్భజలాలను, ప్రకృతి వబరులను కాపాడాల్సిన అధికారులు మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జోరందుకున్నాయి. బోరుతవ్వకాలు చేపట్టినప్పుడు ఖచ్చితంగా ప్రభుత్వ అధికారుల అనుమతి తీసుకోవాలి..అటువంటిది ఎవరి అనుమతి లేకుండా బోర్ల తవ్వకాలు యదేచ్ఛగా చేస్తున్నారు. అలాగే విచ్చలవిడిగా నీటి సరఫరా చేసినా వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం మౌనం వహిస్తున్నారు. అయితే నీటి డిమాండ్ నేపథ్యంలో అధికారులతో ట్యాంకర్ల దందా వారితో కుమ్మక్కై జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. నిత్యం వందల సంఖ్యలో ట్యాంకర్లు తిరుగుతున్నా అధికారులు ఏ మాత్రం పర్యవేక్షణ చేయడం లేదు. చూసి చూడనట్లుగా వ్యవహరించడం వల్ల అధికారులు ట్యాంకర్ల వారితో కుమ్మక్కై ప్రకృతి వనరును తోడేస్తూ...



యదేచ్ఛగా అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారనేది కళ్ల ముందు అనేక సాక్ష్యాలు దర్శణమిస్తున్నా.. చర్యలు తీసుకోవడానికి అదికారులు ముందుకు రాకపోవడాన్ని చూస్తే వారికి అందాల్సిన ముడుపులు బారీగానే అందుతున్నాయనేది నమ్మక తప్పదు. ఇక్కడి నీటి దందా ఒక సిండికెట్ లా ఏర్పడి నడిపిస్తున్నారు. మియాపూర్ లో వున్న ఈ 554ఎకరాల మేర భూమి గతంలో రెవిన్యూ శాఖ ఆధీనంలో వుండేది. కొన్ని నెలల క్రితం అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపణల మధ్య ఈ భూమిని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ ఎం డి ఏ) కి బదలాయించారు. వెంటనే హెచ్ఎండీఏ అధికారులు కంచె వేసి భద్రత ఏర్పాట్లు చేశారు. కానీ, ఆ కంచె కట్ చేసి సుమారు అరకిలోమీటర్ లోపల ఈ సిండికెట్ మెంబర్లు ఒకదగ్గర 5బోర్లు మరోదగ్గర 3 బోర్లు వేసి ఈ నీటి దందా చేస్తున్నారు. ఇప్పటికైనా సదరు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే .. మరింత గడ్డు పరిస్థితులు ఏర్పడక తప్పదు

### .రోజుకు వందల ట్యాంకర్లు – లక్షల్లో నీటి లావాదేవీలు

నీటి అవసరాలు పెరగడంతో పాటు మంచి ఆదాయం నీళ్ల దందాలో రావడంతో బోర్ల తవ్వకాలు విరివిగా చేపడుతున్నారు. పాతాలమంతా లోతుకు బోర్లతో తవ్వకాలు చేపడుతున్నారు. నగర శివారు ప్రాంతాల్లో విచ్చలవిడిగా బోర్ల తవ్వకాలు చేపడుతున్నారు. వాల్టా చట్టాన్ని పక్కాగా అమలు చేయాల్సిన అధికారులు పూర్తిగా పర్యవేక్షణ ను గాలికి వదిలేశారు. అటు రెవెన్యూ శాఖ అధికారులు సైతం పట్టీపట్టనట్లుగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారుల దందా జోరుగా కొనసాగుతోంది. ఒక్కో చోటు మూడు నుంచి నాల్గు బోర్ల తవ్వకాలు చేపడుతున్నారు. అది పూర్తిగా విరుద్ధమని తెలిసినా ట్యాంకర్ల దందాను మాత్రం ఆగడం లేదు. ఒక్కో ట్యాంకర్ లీటర్ల చొప్పున విక్రయిస్తున్నారు. 20 వేల లీటర్లు, 10 వేల లీటర్లు, 5 వేల లీటర్ల చొప్పున ఒక్కో రేటును ఫిక్స్ చేసి మరీ వసూలు చేస్తున్నారు. 20 వేల ట్యాంకర్ నీటికి 2500లు నుంచి మొదలుకొని 1500ల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. రోజుకి కనీసం 2లక్షల రూపాయల ఆదాయం ఆర్జిస్తోంది. ఈ దందా ఒకటి కాదు, రెండు కాదు %–% మూడేళ్లుగా సాగుతూనే ఉంది. ఈ వ్యాపారం కళ్ళముందే జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడమేకాదు, నేరుగా మద్దతు ఇస్తున్నట్లే అనిపిస్తుంది.

### మామూలుగా తీసుకునే మామూళ్లు?

స్థానికుల చెప్పిన వివరాల ప్రకారం, రెవిన్యూ శాఖ, హెచ్ఎండీఏలోని సంబంధిత అధికారులు మాసానికి ఒకసారి ముడుపులు తీసుకుంటున్నారు. ఇందుకు గట్టి ఆధారాలున్నాయని అంటున్నారు. “మామూలుగా రాత్రిపూట ట్యాంకర్లు వస్తాయి. లారీ డ్రైవర్లు ఎవరికైనా ఏం చెప్పినా, ‘అధికారుల అనుమతి వుంది’ అంటారు. ఎలా అనుమతిస్తారు? ప్రభుత్వ భూమిలో బోర్లు ఎలా వేశారు?” ఒకట రెండా 27 టంకార్లు ప్రతి రోజు సుమారుగా 120 నుండి 150 సార్లు వచ్చి వెళ్తుంటే, అక్కడ హెచ్ ఎం డి

ఏ అధికారులు ఏర్పాటు చేసిన కంచె తొలగించి ట్యాంకర్లు రాకపోకలు జరుపుతుంటే అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### కేవలం నీటి దందా కాదు %–% భవిష్యత్తులో భవనాల కుట్ర?

ఈ భూమిని ఆక్రమించాలనే ప్రయత్నాల్లో భాగంగా ముందుగా బోర్లు వేసి, వాటి ద్వారా స్థలం మీద ఆధిక్యత చూపించి, తరువాత నిర్మాణాలకు దారి తీసే కుట్ర కూడా ఉండే అవకాశం ఉందని కొందరు స్థానికులు అంటున్నారు. గతంలో ఇటువంటి ఘటనలే మన హైదరాబాద్ కు కొత్త కాదని తదితర ప్రాంతాల్లో జరిగాయి వాపోతున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడల్సిన అధికారులే నిమ్మకునిద్రేతినట్లు వ్యవహరించడం సమాజానికి మంచిది కాదాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# ప్రజా ఉద్యమాలలోనేలకొరిగిన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా వ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పాలి

తొలిఅడుగు మియాపూర్ : మియాపూర్ డివిజన్ లో నడిగడ్డ తాండ లో యం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 24 నుండి 30 వరకు అమరవీరుల –అమర జీవుల సంస్మరణ వారోత్సవాలను జరపాలనే నిర్ణయంలో భాగంగానే శుక్రవారం నడిగడ్డ తండాలో పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు దేవనూరి నరసింహ అధ్యక్షతన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యం సి పి ఐ (యు )మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్ మాట్లాడుతూ ... , తాడిత పీడిత ప్రజల కోసం ,మనిషిని మనిషి దోపిడి చేసే వ్యవస్థ మార్పు కోసం , దొరల దోపిడి దారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వీరులను స్మరించుకున్నారు. ఇండ్లు లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కావాలని ఉప్పెనల ఉధృతమైన ప్రజా పోరాటాలను చూసిన నాటి పాలకవర్గ పార్టీ అయిన కాంగ్రెస్ అండదండలతో భూస్వాములు , ప్రజా కంఠకులు , పీడిత ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి సాగించిన మారణ హోమంలో ఆణిముత్యం లాంటి విప్లవ ముద్దుబిడ్డలు అన్నారు. నేలకొరిగారని గుర్తు చేశారు .కష్టజీవుల రాజస్థాపన కోసం రాజీలేని పోరాటాలు నిర్మించి ఈ దోపిడి రాజ్యం సృష్టించిన అనేక నిర్బంధాలను దాడులను , పోలీస్ చిత్రహింసలను ఎదుర్కొని సుదీర్ఘ పోరాటాలలో ప్రయాణిస్తూ అనారోగ్యాలతో మరణించిన కామ్రేడ్స్ అందరిని స్మరిస్తూ వారు చూపిన బాటలో వాటి నిర్మాణాన్ని బలోపతం చేయడానికి అమరవీరుల త్యాగాలు ముందు తీసుకెళ్లడానికి ఎర్ర జెండాను అంకితమై పనిచేశారని తెలిపారు. అమరవీరుల ఆశయాల చాలా గొప్పవి పేద ప్రజలకు వైద్యం విద్య ఉచితంగా అందించే వరకు ఈ పాలకవర్గ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులు కర్ర దానయ్య, కమిటీ సభ్యులు దేవనూరి లక్ష్మి, డివిజన్ నాయకులు ఎస్ కే గౌసియా బేగం, స్థానిక పార్టీ సభ్యులు, ఖైరునిషా బేగం, జేబునిస బేగం, ముఖేశ్వరి మనీషా, సంధ్య పాల్గొన్నారు .



## ఇంటర్ లో తెలుగును కొనసాగించాలి




తొలిఅడుగు – గచ్చిబౌలి : తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ద్వితీయ భాషగా తెలుగు స్థానంలో సంస్కృతాన్ని పెట్టాలని భావిస్తున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యాపక బృందం శుక్రవారంనాడు తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్, డైరెక్టర్ %ం% సెక్రటరీ, శ్రీకృష్ణ ఆదిత్య, రీజనల్ జాయింట్ డైరెక్టర్ %ం% కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.జయప్రదాబాయిగార్లకు ఒక వినతి పత్రాన్ని ఇచ్చినట్లు హెచ్చీయూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల మాతృభాషగా ఉన్న తెలుగును నిత్య వ్యవహారంలో ఒక భాగమని, ఇతర సబ్జెక్టుల వలె విజ్ఞానాన్ని అందించే ఒక సబ్జెక్టు అని అటువంటి తెలుగుని నిర్లక్ష్యపరిచే చర్యలు సరైనవి కాదని సంబంధిత అధికారులకు వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నాడు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములుతో పాటు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య త్రివేణి వంగరి, డా.భుక్యా తిరుపతి ఇతర అధ్యాపకులు వెళ్లి వినతి పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై దాడి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్వచ్ఛంద సంస్థ మార్క్స్ హెూప్ డెవలప్మెంట్ కౌన్సిల్ సీఈఓ, లీగల్ అడ్వైజర్ దీప్తి రమేష్



తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 25 : జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై దాడి తీవ్ర దిగ్భ్రాంతి . వ్యక్తం. చేసిన స్వచ్ఛంద సంస్థ మార్క్స్ హెూప్ డెవలప్మెంట్ కౌన్సిల్ సీఈఓ, లీగల్ అడ్వైజర్ దీప్తి రమేష్ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి దేశాన్ని .దిగ్భ్రాంతికి గురిచేసిందని స్వచ్ఛంద సంస్థ మార్క్స్ హెూప్ డెవలప్మెంట్ కౌన్సిల్ సీఈఓ మరియు లీగల్ అడ్వైజర్ దీప్తి రమేష్ అన్నారు. ఈ దాడి లో 28 మంది కి పైగా ప్రాణాలు కోల్పోయిన ఘటన బాధాకరం అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ "ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి భగవంతుడు శాంతి ని ప్రసాదించాలని ప్రార్థిస్తూనాను. అలాగే గాయపడిన వారికి త్వరగా కోలుకునే శక్తిని వారి కుటుంబాల కు మనోధైర్యాని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పరిహారని స్వాగతిస్తునాం అన్నారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## పహల్గాం ఉగ్రదాడి పాశావిక, అనాగరికమైన చర్య

**– కొవ్వొత్తులతో మృతులకు నివాళు లర్పించిన శ్రీ విద్యాభ్యాస పాఠశాల విద్యార్థిని విద్యార్థులు**



తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 25 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పహల్గాం ఉగ్ర దాడి పాశావిక, అనాగరికమైన చర్య కొవ్వొత్తులతో మృతులకు నివాళులర్పించిన శ్రీ విద్యాభ్యాస పాఠశాల విద్యార్థిని విద్యార్థులు జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టెర్రరిస్టులు అత్యంత క్రూరంగా దాడి చేసి ఇరవయి ఆరుగురు భారత పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన చర్య అని ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్ డి నా సర్ పాషా అన్నారు.శుక్రవారం సాయంత్రం మణుగూరు మండలం సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో జరిగిన పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్లు కాల్చి రక్తశక్తం చేసి మరణహెూమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. భూలోక స్వర్గం కాశ్మీరును నరకప్రాయంగా మార్చిన సంఘటన పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి ప్రకటించారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిలో తెలుగు రాష్ట్ర యువకులు కూడా ఉన్నారని మృతులకు సంతాపం తెలియజేయడంతో పాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. టెర్రర్ ఎటాకు యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంగోత్ మంగీలాల్, శ్రీ విద్యాభ్యాస పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, సిబ్బంది రాధా తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి షేర్ రవీందర్ యాదవ్

**– బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సైకత శిల్పంను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత**
**– ఛలో వరంగల్ సభ విజయవంతం కోసం పూరీ తీరాన సైకత శిల్పం**
**– 25 ఏళ్ల సంబరంకు ప్రతీ ఒక్కరూ తరలి రావాలని ఏర్పాటు చేసిన రవీందర్ యాదవ్**
**– సైకత శిల్పం వీడియోను తన నివాసంలో విడుదల చేసిన ఎమ్మెల్సీ కవిత**
**– శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలి : ఎమ్మెల్సీ కవిత సూచన**






తొలిఅడుగు / శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి షేర్ రవీందర్ యాదవ్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గ యువనాయకుడు రవీందర్ యాదవ్ కృషిని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ పూరీ తీరాన కేసీఆర్ సైకత శిల్పాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ ఆవిష్కరణు ఎమ్మెల్సీ కవిత తన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. శేరిలింగంపల్లిలో గులాబీ దళం తగ్గలేదన్నారు. ఇదే జోష్ తో ఉండాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సంబంధించి పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పాన్ని ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన ఛలో వరంగల్ సభ పేరిట శేరిలింగంపల్లికి చెందిన రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. అధినేత కేసీఆర్ చిత్రపటంతో పాటుగా ఛలో వరంగల్, 25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు సభకు తరలి రావాలని కోరుతూ ఏర్పాటు చేసిన సైకత శిల్పంకు సంబంధించిన వీడియోను రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవితను కలిసి వివరించారు. సైకత శిల్పం వీడియోను చూసి చాలా బాగుందని కితాబు ఇచ్చారు. అందుకు సంబంధించిన వీడియోను ఎమ్మెల్సీ కవిత రవీందర్ యాదవ్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పూరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని, వారికి అన్ని దగ్గరుండి చూసుకోవాలని రవీందర్ యాదవ్ కు ఎమ్మెల్సీ కవిత సూచించారు. ఉద్యమ స్ఫూర్తిని చాటేలా శేరిలింగంపల్లి గులాబీ సైన్యం కదిలి రావాలని స్పష్టం చేశారు. భారీ సంఖ్యలో సభకు తరలి వస్తామని రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా కవితకు తెలిపారు. ఇంటికి ఒక్కరూ తమ నియోజకవర్గం నుంచి తరలి రానున్నట్లుగా స్పష్టం చేశారు.

## విద్యార్థినుల ప్రైవేటు వీడియోలు, ఫొటోలు బహిర్గతం



తొలిఅడుగు / హైదరాబాద్ : బాలికల హాస్టల్ వార్డెన్ విద్యార్థినుల ప్రైవేటు వీడియోలు, ఫొటోలు తీసి ఇతరులకు పంపిస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ విద్యార్థులు తరగతులను బహిష్కరించి కళాశాల ముందు ధర్నా చేశారు. రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అవుషాపూర్‌లోని ఈ కళాశాలలో బాలికల హాస్టల్ వార్డెన్ రూప గత కొన్ని రోజులుగా విద్యార్థినుల ప్రైవేటు వీడియోలు, ఫొటోలు తీసి బాలుర చీఫ్ వార్డెన్ సత్యనారాయణకు పంపిస్తున్నట్లు కొందరు విద్యార్థులు గుర్తించారు. ఇందుకు బాధ్యులైన వారిని వెంటనే సస్పెండ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తరగతులు బహిష్కరించి కళాశాల ముందు ధర్నాకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగిన విద్యార్థులకు నచ్చజెప్పినా వినకపోవడంతో స్పందించిన కళాశాల యాజమాన్యం ఇద్దరిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడంతో ధర్నాను విరమించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఒక్కటైన గళాలు ఉగ్రవాదానికి గట్టి సమాధానం..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ముస్లిం సోదరులు ఐక్యతగా చేపట్టిన నిరసన ర్యాలీ దేశభక్తికి భారత్ దేశ వ్యాప్తంగా స్ఫూర్తిదాయక సంఘటనగా నిలిచింది. మతాలకు అతీతంగా దేశాన్ని కాపాడే సంకల్పంతో ముందుకొచ్చిన ఈ ర్యాలీ ప్రతి ఒక్క భారతీయుడి గుండెల్లో గర్వాన్ని నింపింది. ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకులు శ్రీ ప్రశాంత్ ముదిరాజ్ స్పందిస్తూ దేశ భద్రతకంటే గొప్పది ఏ మతమూ కాదు. ఈరోజు ముస్లిం సోదరులు చూపిన ఐక్యత ప్రతి పౌరుడికి స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. దేశం మీద దాడి జరిగితే మనమంతా ఒక్కటిగా నిలబడతాం. ఒక్కొక్కడిగా గొంతెత్తితే గళం,
ఒక్కటిగా గర్జిస్తే విప్లవం!

దేశం కోసం మనం ఒక్కటైతే ఉగ్రవాదం ఎప్పటికీ ఓడిపోతుంది. ఈ సంఘటన ద్వారా 'దేశ భద్రత' అనే విషయంపై ప్రజలంతా ఒకటిగా చైతన్యవంతంగా స్పందించిన తీరు, భవిష్యత్ తరాలకు దేశభక్తి పాఠంగా నిలిచే విధంగా ఉంది..


## ప్రజా నేత కామ్రేడ్ మంతెన నారాయణరెడ్డి కి సిపిఎం జనగామ జిల్లా కమిటీ లాల్ సలాం




తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 25 : జనగామ . సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా ఉద్యమ నేత ప్రజా నేత కామ్రేడ్ మంతెన నారాయణ రెడ్డి 31 వ వర్ధంతి సభ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ 1994 నిరాయుదుడిగా ఇంట్లో ఉన్న మంతెన నారాయణరెడ్డి పై నక్సలైట్లు పాశవీకంగా కాల్పులు జరిపి చంపడం జరిగింది. నారాయణరెడ్డి ప్రజా నాయకుడిగా ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషించడ మే కాకుండా రైతాంగానికి సాగునీరు అందించాలని వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అందించాలని భూమిలేని నిరుపేదలను సమీకరించి అనేక పోరాటాలు చేసి భూములు పేదలకు పంచడం జరిగిందన్నారు దీంతో పాటు గణపురం ప్రాంతంలో బలమైనటువంటి పార్టీని నిర్మించి ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు నారాయణ రెడ్డి రైతులకు గిట్టుబాటు ధర కావాలని చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేదలకు విద్య అందించాలని ఇప్పగూడెం సర్పంచిగా ఉండి కూడా ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించడం జరిగిందన్నారు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన నారాయణరెడ్డి ప్రజలతో సాధారణంగా ఉండి సాధారణ ప్రజలతో కలిసి ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నారు నారాయణరెడ్డి ఆశయాలు ముందుకు తీసుకు పోవడం కోసం ప్రతి పార్టీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచు విజేందర్ పుత్కనూరి ఉపేందర్ నాయకులు ధర్మభిక్షం పల్లెర్ల లలిత తూటి దేవదానం మదా రుబొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ అజ్మీర సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## ఆదివాసి చిరు ఉద్యోగులపై వేధింపులను సహించం

**– ఆదివాసి సంఘాల డిమాండ్**



తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 25 : పినపాక నియోజకవర్గం పరిధిలోని పలు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నటువంటి ఆదివాసి ఉద్యోగులపై లంబడి,గిరిజననేతరులు పలు రకాల ఆగడాలతో ఉద్యోగం చేయలేని విధంగా వేధింపులకు గురి చేసే విధంగా వ్యవహరిస్తే ఇటువంటి ఘటనను సహించేది లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా జేఏసీ అధ్యక్షుడు వాగబోయిన చంద్రయ్య దొర డిమాండ్ చేశారు.ఎంతో నిబద్ధతో విధులు నిర్వహిస్తున్న చిరు ఉద్యోగులను వత్తుళ్లకు లోనైయ్యే విధంగా వ్యవహరించే తీరు సరి కాదన్నారు.ఉద్యోగ బాధ్యతను సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఆదివాసి చిరు ఉద్యోగులకు ఎటువంటి కష్టం వచ్చినా అన్నివేళ అండగా ఉంటామన్నారు.శృతి మించి వారి ఆగడాలతో ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలిగిన తమ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకి శ్రీకారం చుడతామని ఒక ప్రకటనలో తెలిపారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎంపీడీవో కు పిర్యాదు లేఖ


తేదీ:25/04/2025

శ్రీయుత గౌరవనీయులైన మండల MPDO గారికి నమస్కరించి వ్రాయునది

విషయం: హుజూరాబాద్ మండల పరిదిలోని రోడ్లకు ఇరువైపుల ఉన్నటువంటి చెట్లకు గులాబీ రంగు వేసిన వారిపైన చర్యల కొరకై ఫిర్యాదు

మా మనవి ఏమనగా ఈ నెల అనగా 27/04/2025 రోజున జరుగుతున్నటువంటి BRS భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి సమావేశానికి ప్రచారం నిమిత్తము స్థానిక హుజూరాబాద్ MLA పాడి కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ మండలం లోని సింగపూర్ గ్రామం నుండి చిన్నపాపయ్యపల్లి గ్రామం వరకు మరియు పరకాల క్రాస్ రోడ్డు నుండి కందుగుల గ్రామం వరకు రహదారులకు ఇరువైపుల గల చెట్లకు BRS పార్టీ జరుపుతున్న రజతోత్సవా సభను ప్రచారం చేస్తూ పర్యావరణానికి నష్టం కలిగించే విధముగా మరియు పర్యావరణాన్ని పార్టీ సమావేశానికి వాడుకొని చెట్లకు అన్నింటికీ BRS పార్టీ కి సంబందించిన రంగు గులాబీ రంగు వెయ్యడం జరిగింది ఆ రంగులో ఉన్నటువంటి కెమికల్స్ వల్ల ఆ చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది.కావున ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినటువంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోగలరని మనవి.

ఇట్లు

పర్లపల్లి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కరీంనగర్
చిన్నల శ్రీకాంత్, నియోజకవర్గ ఉప అధ్యక్షులు, హుజూరాబాద్
పంజాల అరవింద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, హుజూరాబాద్, Cell No: 8464968763
ఉమ్మడి సందీప్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి, హుజూరాబాద్
వలసని సుమన్, మండల ఉపద్యక్షులు, ఇల్లంతకుంట
దేవునూరి వినయ్, మండల ఉపద్యక్షులు, జమ్మికుంట
మండల ఉపాధ్యక్షులు జమ్మికుంట
బీసడి వంశీ, NSUI పట్టణ అధ్యక్షులు జమ్మికుంట



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 25 : ఈనెల 27న జరుగుతున్నటువంటి బీఆర్ఎస్ భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి సమావేశానికి ప్రచార నిమిత్తం స్థానిక హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామం నుండి చిన్నపాపయ్యపాలి గ్రామం వరకు మరియు పరకాల క్రాస్ రోడ్ నుండి కందుగుల గ్రామం వరకు రహదారులకు ఇరువైపుల గల చెట్లకు బీఆర్ఎస్ పార్టీ జరుపుతున్న రజతోత్సవసభను ప్రచారం చేస్తూ పర్యావరణానికి నష్టం కలిగించే విధంగా మరియు పర్యావరణాన్ని పార్టీ సమావేశానికి వాడుకొని చెట్లకు అన్నిటికీ బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గులాబీ రంగు వేయడం జరిగింది అ రంగులో ఉన్నటువంటి కెమికల్స్ వల్ల చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది కావున ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసువాలని యువజన కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ ఎంపీడీవో పిర్యాదు చేయడం జరిగింది ఆ తరువాత బీఆర్ఎస్ పార్టీ చెట్లకి వేసినటువంటి గులాబీ రంగుని తొలగించి చెట్లకి సున్నాన్ని వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజికవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, హుజూరాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్, ఇల్లంతకుంట మండల ఉపాధ్యక్షులు వాలసాని సుమన్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్,అకినపల్లి శ్యామ్ మరియు జమ్మికుంట పట్టణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బీసాడి వంశీ కృష్ణ పాల్గొన్నారు.

## రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

**– అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు**
**– మంత్రి పొంగులేటి హెచ్చరిక**

హైదరాబాద్ : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( వయస్సు 34), మచ్చ సురేష్ ( వయస్సు 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుండి తన పిఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జామా మసీద్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీద్ నందు ఈ రోజు మసీదు పరిధిలోని ముస్లిం సోదరులు అందరూ కలిసి నూతన కమిటీనీ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కొనసాగుతూ ఉండటం విశేషం.

గౌరవ అధ్యక్షుడు షేక్ అలీ ఖురేషి,
అధ్యక్షుడు షేక్ అబ్దుల్ శబ్బార్,
ఉపాధ్యక్షుడు షేక్ సాదిక్ పాషా,
సంయుక్త కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్,
ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ బాబా,
వెల్ఫేర్ సెక్రెటరీ షేక్ అబ్దుల్ వహీద్,
ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అన్వర్ జానీ,
కోశాధికారి షేక్ హుస్సేన్ అలీ ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దల సహాయ సహకారాలతో, సలహా, సూచనలతో జమా మసీద్ అభివృద్ధితో పాటు ముస్లింలు యోగ క్షేమాలపై దృష్టి సారించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మసీదును అభివృద్ధి పథంలో నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ ఏకగ్రీవ ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన ముస్లిం సోదరులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ముస్లిం సోదరులందరూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ప్రమాదమే... ఉగ్రవాదులను వెంటనే వేరువేయాలి

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 25 : నెల్లుట్ల గ్రామ యువకులు. నిన్నటి రోజున జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో భారతీయ టూరిస్టుల పైన జరిపిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ, ఈ దాడిలో చనిపోయిన కుటుంబాలకు మనోధైర్యం కలగాలని కోరుకుంటూ ఈరోజు నెల్లుట్ల గ్రామస్తులు యువకులు అందరు కలిసి వందే మాతరం అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర కొవ్వతులు వెలిగించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ దుర్ఘటనలో తమ ప్రాణాలను కోల్పోయిన కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భగవంతుడు మనోధైర్యాన్ని , శక్తిని కల్పించాలని.. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కాంక్షించారు. మతం ఎవ్వరినీ చంపమని చెప్పదు..మతం ముసుగులో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న పాకిస్థాన్ లోని ఉగ్రవాదులందరిని కఠినంగా శిక్షించాలని భారత ప్రభుత్వం ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చూడాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల గ్రామస్తులు, యువకులు, పాల్గొన్నారు.



# వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ





తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 25 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ గారు ఈరోజు మధ్యాహ్నం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ మరియు ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు మరియు డయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు మరియు అక్కడికి వచ్చిన రోగులను వారికి అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేబర్ రూమ్ ని సందర్శించి గౌరవ కలెక్టర్ మేడం గారి సూచనల మేరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి కానుపు లన్నీ గవర్నమెంట్ నార్మల్ డెలివరీల కొరకు ప్రోత్సహించి సిజేరియన్ డెలివరీల పర్సంటేజీ తగ్గించాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలన్నారు. అదేవిధంగా అవుట్ రీచ్ కేంద్రాలలో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికీ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికీ స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీలో వావిలాల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

# కేసీఆర్ ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురు చూస్తున్నారు..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో మహబూబ్నగర్ న్యూ టౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో మరియు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలమూరు ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతు ఈనెల 27వ తేదీన వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ ముఖ్య మంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురుచూస్తున్నారు అని వారు మాట్లాడిన ప్రసంగాని ప్రతి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి చేరేలా చూడాలని అన్నారు. వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని అంతే కాకుండా సభకు వచ్చే నాయకులు కార్యకర్తలు జాగ్రత్తగా వచ్చి తిరిగి వెళ్లాలని భద్రతాపరమైన సూచనలను సూచించారు..

# పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం

- చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి
- ప్రభుత్వ ఔషధాలను అర్హులకు అందించాలి





తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 25 : శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శుక్రవారం సభలో కలెక్టర్ మాట్లాడారు. రూ.40 వేల విలువైన 54 రకాల వైద్య పరీక్షలను ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఉచితంగా అందిస్తున్నామని మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని.. ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్, ట్యూమర్ వంటి ప్రమాదకర వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స పొందితే నయం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు వైద్య సహాయం ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ పొందవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఇల్లందకుంటలో ఏడుగురు చిన్నారులు తక్కువ ఎత్తుతో, 9 మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిపారు. అబా కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రైవేటు కంటే నాణ్యమైన ఔషధాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని.. వీటిని అర్హులకు చేరవేయాలని వైద్య సిబ్బందిని, ఆశ వర్కర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షల

# భారత్ సమ్మిట్ లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : నేటి నుంచి హైదరాబాద్ లోని హెచ్.సి.సి. లో జరుగుతున్న భారత్ సమ్మిట్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో వందకు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరు అయ్యారు. దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ కు హాజరు కానున్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి, మేథో నాయకత్వంలో అగ్రగామిగా నిలిపేందుకు ఈ సదస్సు కీలకం కానున్నది. రాష్ట్రంలో దేశవిదేశీ పెట్టుబడులను పెంచడం, రాష్ట్రాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయడం,సాంకేతిక ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడం తదితర సదస్సులో భాగంగా ఉన్నాయి. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రంలోని వనరులు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించారు. ఈ సదస్సులో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్,మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు..

# ముస్లిం ఉగ్రవాదులు దాడి చేసినందుకు బాధలేదు.

- కానీ ఈ దేశంలో ఉన్న ముస్లిం బయటకొచ్చి స్పందించక పోవటం చాలా బాధాకరం.
- ఇన్నేండ్లు అందరూ సమానం అని నిద్రలో ఉన్నాం..
- కానీ ఇప్పటికైనా హిందువులు మత్తులో నుండి లేవాలని హెచ్చరిస్తున్నాం .



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ఈరోజు కొందుర్గ్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల చేసిన దాడికి నిరసనగా పార్టీలకు అతీతంగా హిందువులు బయటికి వొచ్చి పెద్దయెత్తున ర్యాలీ తీసి చౌరస్తాలో నిరసన వ్యక్తం చేయడం ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ముస్లిం ఉగ్రవాదులు చేపట్టిన దాడిపై తీవ్ర స్థాయిలో హిందువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దేశంలో నివసిస్తున్న ముస్లింలు బయటకు వచ్చి స్పందించకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ముస్లిం ఉగ్రవాదులు హిందువులను వెతికి గుర్తించి చంపితే ఇక్కడున్న ముస్లింలాం బదులం అవుతున్నాం ఉగ్రవాద నా కొడకల్లారా మేమంతా ఒక్కటేరా అని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఎందుకు బయటికి రాలేదని వారు అన్నారు వర్ఫ్ బోర్డ్ బిల్లు కు వ్యతిరేకంగా ప్రతి నియోజక వర్గానికి 10 వేల మంది బయటికి ఒచ్చారు కదా మరి ఇప్పుడెందుకు రాలేక పోయారు ఇప్పటికైనా మేం సెక్యులర్ అని చెప్పుకునే వెధవల్లారా ఆలోచించండి ఒక్కసారి లేని హిందువులు బయటికి వస్తే మొదటి ప్రతాపం సెక్యులర్స్ మీదనే దాడి అవుతాదని వారు హెచ్చరించారు ఇన్నాళ్లూ “అందరూ సమానం” అనే మాయాలో నిద్రలో మునిగి ఉన్న హిందువులు, ఇప్పటికైనా మేలుకుని ముస్లిం ఉగ్రవాదం వెనుక ఉన్న కుట్రలను గుర్తించాలని పిలుపునిచ్చారు. ఈరోజు కొందుర్గ్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో అన్ని పార్టీలకు అతీతంగా గ్రామంలోని హిందూ సోదరులు ఒకతాటిపైకి వచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ చౌరస్తాలో ఉగ్రవాద దాడిని ఖండిస్తూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ ధీశక్తిని వ్యక్తం చేశారు..

# మీరు విధులు నిర్వహించే ప్రదేశంలో ఎవరైనా అవమానపరిచిన మానసికంగా హింసించిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి

- సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి
- సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి
- గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 25 : గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి రెండవ బ్యాచ్ డాక్టర్లకు నర్సులకు, మరియు సిబ్బందికి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్/ పోక్సో/ షీటీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, మరియు గజ్వేల్ షీటీమ్ బృందం ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని ఉద్యోగాలు నిర్వహించాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ అన్నపూర్ణ, డాక్టర్ మంజుల ఏడి జయశ్రీ, మరియు హాస్పిటల్ సిబ్బంది, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య , కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# సమ్మోహనాస్త్రం



బక్కపలచని శరీరమే అయినా
కంచు కంఠమై మోగే గొంతు.....
కరెంటు చార్జీల పెంపుతో మొదలై...
సమైక్య పాలనపై సమరశంఖం పూరించిన గొంతు....
తెర్లవుతున్న తెలంగాణ బతుకులకు తెరచాపై
నిలిచి,నినదించిన గొంతు....
నిద్రాణమైన తెలంగాణ జాతికి నిత్య చైతన్యం అందించిన గొంతు....
నిండు అసెంబ్లీలో నిశిద్ధ పదమైన తెలంగాణను
నిత్య స్మరణ నినాదంగా మార్చిన గొంతు...
సమైక్య పాలకుల ముందు సాగిల పడకుండా
నిటారుగా నిలబడి నినదించిన గొంతు...
ఒక్కడుగా మొదలై,
జై తెలంగాణ నినాదంతో జైత్రయాత్ర నడిపి
గమ్యాన్ని ముద్దాడిన గొంతు....
చావో,రేవో తేలిపోవాలని,
పది రోజులు పచ్చి మంచినీళ్లు ముట్టక
పట్టువట్టి రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయించిన గొంతు...
నిరంతరం తెలంగాణ గురించే ఆలోచిస్తూ,
ఇయ్యాల దేశమే తెలంగాణను అనుసరించేలా తీర్చిదిద్దిన గొంతు...
పలుకుబడుల తెలంగాణ పదాలైనా,
గంగా జామునా తెహజీబ్ లా ప్రవహించే ఊర్దూ ముషాయిరా అయినా,
ప్రపంచాన్నే పలకరించే ఇంగ్లిష్ ప్రొవర్బ్ అయినా
ఆ గొంతులో అలవోకగా పలుకుతయి.....
శబ్దమై మోగినా,
నిశ్శబ్దంగా ఉన్నా తెలంగాణ రాజకీయాల్ని
తన చుట్టే గింగిరాలు తిప్పుకొనే గొంతు...
ఏం మాట్లాడతాడో,ఏం ధైర్యం ఇస్తాడో,ఎట్లా కొట్లాడదామని పిలుపునిస్తాడో అని ఎదురుచూస్తూనే ఉండే గొంతు.....
సభికులపై సమ్మోహనాస్త్రం
ఆ గొంతు
అగో ఆ గొంతే
ఎల్కతుర్తిలో మోగబోతుంది....
రండి...
రజతోత్సవ సంబరాన మోగే
రణ నినాదంలో గొంతు కలుపుదాం....
ఎల్కతుర్తిలో తెలంగాణ ఐక్యతను ఎలుగెత్తి చాటుదాం....

మాదాసు శ్రీనివాస్
గజ్వేల్

# దళారులను నమ్మి మోసపోవద్దు



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 25 : గజ్వేల్ మండలం లోని భంగ్లావేంకటాపూర్ సింగాటం కొల్గుర్ గ్రామంలో వడ్ల కొనుగోలు ఐకేపి సెంటర్లు ప్రారంభం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు పెట్టుబడి రాయితీ రైతు రుణమాఫీ వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అంతేకాకుండా రైతులకు గిట్టుబాటు ధర తో పాటు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని నిరూపించుకున్నామని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం లోని భంగ్లావేంకటాపూర్ సింగాటం కొల్గుర్ గ్రామంలో వడ్ల కొనుగోలు ఐకేపి సెంటర్లను ప్రారంభించిన మెదక్ ఏమ్మెల్సీ యాదవరెడ్డి గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లు ప్రారంభించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మిక దీక్ష దినం మేడేను జయప్రదం చేయండి

- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 25 : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 139 వ మే డే ను విజయవంతం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తి లు పిలుపునిచ్చారు. సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1886లో చికాగో నగరం లో చెందిన రక్తం నుండి పుట్టిన జెండా ఎర్ర జెండా అని నాటినుండి ప్రపంచవ్యాప్తంగా మే 1న కార్మికుల దీక్ష దినంగా భావించి ప్రపంచవ్యాప్తంగా కార్మికులు జెండాలు ఆవిష్కరించడం, హక్కుల కోసం ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు భారతదేశంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయని, ఉధృతంగా కార్మిక వర్గం మే డే ను విజయవంతం చేయాలని అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి 1923లో నష్టపరిహార చట్టం, 1926 లో కార్మిక చట్టం సాధించుకోవడం జరిగిందని అన్నారు నేడు భారతదేశంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం సంపన్నుల కోసం పనిచేస్తూ కార్మిక చట్టాలు రద్దుచేసి పని గంటలు 12 గంటలకు పెంచి, కార్మిక రక్షణ కవచాలుగా ఉన్న ఈఎస్ఐ పిఎఫ్ సంక్షేమ చట్టాలను రద్దుచేసి యజమానులకు అనుకూలంగా కోడులు రూపొందించారని అన్నారు. కార్మిక వర్గం పై రోజు రోజు నిర్బంధం పెరుగుతుందని ఐక్యమై తిరిగి కొట్టాలని అన్నారు జిల్లావ్యాప్తంగా కార్మిక సంఘాల జెండాలు ఆవిష్కరించాలని, ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




# జనగామ పట్టణంలోని చెరువుకుంటలన్నింటికీ ఎఫ్టీఎల్ బఫర్ జోన్ హద్దులు ఫిక్స్ చేయాలి

- రంగప్ప చెరువు వెలసిన అక్రమ వెంచర్ల ప్లాట్ల రాళ్లను తొలగించాలిలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 25 : జనగామ పట్టణంలోని 6 చెరువు కుంటలకు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ పరిధిని నిర్ణయించి హద్దులు ఏర్పాటు చేసి చెరువు సికాల ఆనుకొని ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉన్న అక్రమ లేఅవుట్ లేని వెంచర్ల ప్లాట్ల రాళ్లను తొలగించి చెరువుకుంటల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఈరోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా కు మెమోరాండం తోపాటు జనగామ పట్టణంలో వివిధ ప్రజా సమస్యల పైన కూడా మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోపు కనకారెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి భవిష్యత్తు తరాల కోసం నీటి వనరుల పరిరక్షణ కోసం చెరువు కుంట శిఖం భూములను చెరువుకుంటలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని అన్నారు జనగామ పట్టణంలో ఉన్న ఆరు చెరువుకుంట శికాలలో ఇప్పటికే మూలోని కుంట బతుకమ్మ కుంట బండకుంట ప్రభుత్వ అవసరాల తో పాటు ఇతర ప్రజల అవసరాల కోసం ఈ కుంటలు మొత్తం పోయాయి అని అన్నారు. 32 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రంగప్ప చెరువు చుట్టూ ఇల్లువెలసి అలాగే ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలోని భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు యదేచ్ఛగా ప్లాట్లు చేసి రోడ్లు వేసి అక్రమార్కులు విక్రయించారు అని తెలిపారు. దీనివల్ల చెరువు సైజు గినదినం తగ్గిపోతూ నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందన్నారు. అలాగే కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న గార్లకుంట,కొత్తకుంట లో దట్టమైన మురికి కంప చెట్లు మొలసి పాములు విషపురుగులకు ఆవాసంగా మారిపోయింది. అందుకోసం చెట్లను తొలగించి కట్టల మరమ్మతులు చేసి నీటి నిల్వ ఉండే విధంగా చూడాలని కోరారు. చెరువు కుంటలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచాలని అని తెలిపారు. నిత్యం వేలాదిమంది జనగామ పట్టణానికి విద్యా వైద్యం వ్యాపారం తదితర అవసరాల కోసం వచ్చే బాణాపురం ఎల్లంల రోడ్డు అండర్ ప్రోస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని అంతేకాకుండా వందలాది కుటుంబాలు నివాసం ఉంటున్న బాణాపురంలో స్మశాన వాటిక లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. స్మశానక వాటిక కోసం రంగ చెరువు శిఖంలో భూమి కేటాయించాలని ఏసి రెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలని ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని మూడో విడత ఇందిరమ్మ స్థలాలలో ఇల్లు కట్టుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి కరెంటు సౌకర్యం మంచినీటి వసతులు కల్పించాలి జనగామ పట్టణంలో కోతులు కుక్కలను నివారించే ప్రజలను రక్షించాలని డిమాండ్ చేస్తూ వివిధ సమస్యలపై మేమోరాండాల ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ ధర్మబిక్షం నాయక్ పల్లెర్ల లలిత పందిళ్ళ కళ్యాణి ఎర్ర రజిత మేడ ఆనంద్ గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాపుకొల్లు శ్రీ సోమా లింగేశ్వరస్వామి మన్యం భూమిహద్దులు.!

తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామం నందు గల శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం మాన్యం భూమిని ఈరోజు పాపకోల్లు రెవెన్యూ పరిధిలోని గుండ్ల రేవు రాంపురం గ్రామాల సరిహద్దు నందుగల సర్వే నెంబర్ 1050 నందు 4 -00 ఎకరాలు మరియు 1051 నందు 6 -16 ఎకరాలు మొత్తం 10-16 ఎకరాల దేవుడి మాన్యం భూమిని సర్వే నిర్వహించి హద్దులు పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బెల్ సింగ్, దేవాదాయ శాఖ సర్వేయర్ అనిల్ కుమార్,జూలురుపాడు రెవెన్యూ సర్వేయర్ ప్రవీణ్, ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయ ఈవో వెంకటరావు, జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి, కల్లూరు టెంపుల్ ఈవో సూర్య ప్రకాష్ రావు, నాచారం టెంపుల్ ఈవో శేషయ్య, అనుపరెడ్డిపల్లి ఈవో వెంకటరమణ, ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ కోదుమూరి కోటేశ్వరరావు, టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ నవీన్



రాథోడ్, ఆలయ సిబ్బంది బి. సంపత్ మరియు దేవాదాయ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు,గ్రామస్తులు, భూమి హద్దు దారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు కన్నీరు తుడిచే కొండంత అండ సీఎం రిలీఫ్ ఫండ్



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 25 : సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల్ పాతూరు గ్రామంలో శుక్రవారం రోజున చిన్న బాల కనకయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ మరియు మండల ఉపాధ్యక్షుడు %డ% డైరెక్టర్ యాదగిరి మరియు గురల నర్సింలు,తాజా మాజీ సర్పంచ్ నర్సింలు చెక్కును అందజేశారు వారు మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం అనే కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలు మేలు చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వేణు గౌడ్ నర్సింలు రవి మరియు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంటిమామిడి మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ కి సన్మానం

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 25 : వంటిమామిడి మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ నియమితులైన రాకేం యాదగిరి గారికి ఘన సన్మానం రాగం యాదగిరి భవిష్యత్తు కాలంలో మరిన్ని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ప్రజా సేవలో దూసుకు వెళ్లాలని ప్రజల కష్టాలకు అండగా ఉంటానని నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు మెరుగైన సేవలు అందిస్తానని మరియు రైతుల కష్టాలు తెలుసుకొని కష్టాలకు అండగా ఉంటానని తెలిపారు పేదలకు కష్టాలకు అండగా డైరెక్టర్ యాదగిరి ఇందులో పాల్గొన్నవారు రాజు ప్రభాకర్ ప్రభాకర్ రాంబాబు సత్తి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# రామాలయం రథోత్సవంలో పాల్గొన్న హరీష్ రావు



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 25 : రామాలయం ఉత్సవాల్లో భాగంగా జరిగిన రథోత్సవంలో పాల్గొని అనంతరం వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు గారు తదననంతరం ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి శస్త్రచికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న గజ్వేల్ మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశంను పరామర్శించారు. ఆ తర్వాత ప్రజ్ఞా గార్డెన్స్ లో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని వధువరులను ఆశీర్వధించారు. ఈ సందర్భంగా వారి వెంట ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి , మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడి మానత్వానికి మాయని మచ్చ

**- జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో భాగం కాశ్మీర్పై ఎవరు కన్నేసిన ఊరుకునేది లేదు**

తొలిఅడుగు - ఏప్రిల్ 25 : కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడి కు నిరసనగా గా ఈరోజు సారపాక జామా మస్జిద్ మజ్జిదే దావత్ నుండి సారపాక ప్రధాన కూడలి వరకు ముస్లిం సోదరులు,ముస్లిం మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించి టెర్రరిస్టుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. భారతీయ ముస్లింల తరఫున కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ గారు కాశ్మీర్లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వల్లే ఈ దాడి జరిగిందని, దేశ భద్రతను లెక్క చేయని విధానాలే ఈ దుర్ఘటనకు కారణమన్నారు. ఈ దాడిలో 27 మంది పర్యాటకుల మృతికి కేంద్రం బాధ్యత వహించాలన్నారు. మహమ్మద్ ఖాన్ గారు మాట్లాడుతూ ముఖ్య డిమాండ్లు వ్యక్తం చేశారు. మోడీ పాలన వైఫల్యం తోనే ఉగ్రవాదుల దాడి.. నరేంద్రమోదీ ప్రభుత్వ వైఫల్యానికి 27 మంది టూరిస్టులు బలి.. టూరిజం ప్రాంతంలో ఆర్మీ సెక్యూరిటీని కేటాయించడంలో మోదీ ప్రభుత్వం విఫలం.. ఆర్మీ సెక్యూరిటీ సమాయాత్తమైతే టూరిస్టుల ప్రాణాలు దక్కేవి... ఉగ్రదాడిని ఖండిస్తున్నాం. అదేవిధంగా మృత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా, వారి కుటుంబాలలో ఒకరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం విద్యార్హతకు సంబంధం లేకుండా ఇవ్వాలని మా డిమాండ్.. ఉగ్రదాడి ఘటనకు కారణమైన రక్షణ మంత్రి %డ% కేంద్ర హెూ%శీ% మంత్రి రాజీనామా చేయాలి.. ఉగ్రదాడిని మతాలకు పూసి మత రాజకీయాలు చేయవద్దు...దాడికి పాల్పడిన ఎంతటి వారినైనా భారత శిక్షాస్మృతి ప్రకారం శిక్ష వేసి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే... పర్యాటకుల వేల సంఖ్యలో అంశంలో ప్రాణాలను కాపాడిన స్థానిక కాశ్మీర్ ముస్లింలు కూడా ఉన్నారు.. మత రాజకీయాలను వదిలివేసి దేశ్ బచావో.. సురక్షిత పాలనను పాలించి ముందుకు సాగండి .. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా కుటుంబ సభ్యుల్లో ఒకరికి విద్యార్హతలకతీతంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం మత రాజకీయాలను వదిలి సురక్షిత పాలన అందించాలి ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కమిటీ సభ్యులు రసూల్ గారు, గుల్ మొహమ్మద్, సలీం, బాబా,కాసింసాబ్,సాబీర్ పాషా, మహబూబ్, అంజద్, రెహమాన్ షరీఫ్, షేక్ మీరా, షారుక్, ఇబ్రహీం, సాలార్ పాషా, సౌకత్, ఖలీల్, తముల్ ఖాన్, రహమత్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభావవంతమైన హార్డ్‌వేర్ ఆవిష్కరణలకు గాను ఎ.ఎస్.ఎం.ఇ., ఐషో ఇండియా 2025ను గెలుచుకున్న మూడు భారతీయ వెంచర్లు

తొలిఅడుగు, హైదరాబాద్ : అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఎ.ఎస్.ఎం.ఇ.) ఏప్రిల్ 25న హైదరాబాద్‌లోని టి-హబ్‌లో తన ప్రధాన సామాజిక ఆవిష్కరణ యాక్సిలరేటర్, ఐషో ఇండియా 2025ను విజయవంతంగా ముగించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం భారతదేశం అంతటా ఉన్న అత్యంత ఆశాజనకమైన హార్డ్‌వేర్-నేతృత్వంలోని సామాజిక వ్యవస్థాపకులను ఒకచోట చేర్చింది, వీరందరూ వ్యవసాయం, శక్తి, ఆరోగ్య సంరక్షణ మరియు రవాణాలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడానికి అనువైన పరిష్కారాలపై పనిచేస్తున్నారు.

ఏడు షార్ట్‌లిస్ట్ చేయబడిన వెంచర్‌లు - కరుణా మొబిలిటీ (పుదుచ్చేరి), డార్ట్ఎంఎల్ (కేరళ), ఫాస్ట్‌సెన్స్ ఇన్నోవేషన్స్ (పుణే), కిసాన్ రోవర్ (రాజస్థాన్), నీన్వా ఇన్నోవేషన్స్ (కాన్పూర్), న్యూరప్ టెక్ సొల్యూషన్స్ (భువనేశ్వర్), మరియు ఆర్ఇ4బిలియన్.ఏఐ (చెన్నై) - ఇంటెన్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్నాయి. ఇంజనీరింగ్ డిజైన్ మరియు ఇంపాక్ట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ప్రముఖ ప్రపంచ నిపుణుల నుండి వారు సాంకేతిక అభిప్రాయం మరియు మార్గదర్శకత్వాన్ని పొందారు.

ఈ కార్యక్రమం ఏప్రిల్ 25న అధిక శక్తితో కూడిన ఉత్పత్తి ప్రదర్శన మరియు అవార్డుల ప్రదానోత్సవంతో ముగిసింది, ఇక్కడ ప్రతిష్టాత్మకమైన ఎ.ఎస్.ఎం.ఇ., ఐషో గ్లోబల్ కోహోర్ట్‌లో చేరడానికి మూడు విజేత వెంచర్‌లను ఎంపిక చేశారు. విజేత వెంచర్లు ఇలా ఉన్నాయి:

**చలివ్ (న్యూరప్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్)**

**సెప్-స్కాన్ (ఫాస్ట్‌సెన్స్ ఇన్నోవేషన్స్)**

**సోలార్-పవర్డ్ అగ్రికల్చరల్ రోబోటిక్ బుల్ (కిసాన్ రోవర్)**

అవార్డు గ్రహీతలు గ్రాంట్ ఫండింగ్‌లో 30,000 అమెరికన్ డాలర్ల వాటాను పొందుతారు, డిజైన్ మరియు ఇంజనీరింగ్ మద్దతు మరియు ఎ.ఎస్.ఎం.ఇ. వారి గ్లోబల్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్‌కు ప్రాప్యతతో పాటు. ఈ వనరులు వారి ప్రోటోటైప్‌లను దీర్ఘకాలిక సామాజిక మరియు పర్యావరణ ప్రభావాన్ని అందించగల మార్కెట్-




సిద్ధంగా ఉన్న పరిష్కారాలుగా స్కేల్ చేయడంలో వారికి సహాయపడతాయి.

పరిశ్రమ నాయకులు మరియు సీనియర్ ఎ.ఎస్.ఎం.ఇ. నాయకత్వం సమక్షంలో ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఎ.ఎస్.ఎం.ఇ., ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు సిఇఒ, టామ్ కోస్టాబైల్ ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు: "ఈ ప్రతిభావంతులైన వ్యవస్థాపకుల దృష్టి మరియు సృజనాత్మకత మరియు నిపుణులైన మార్గదర్శకుల మార్గదర్శకత్వం ద్వారా, ఎ.ఎస్.ఎం.ఇ., ఐషో జీవితాలను మెరుగుపరిచే మార్కెట్-సిద్ధమైన ఉత్పత్తులుగా సంచలనాత్మక ఆలోచనలను మారుస్తోంది. ఈ కార్యక్రమం శక్తి యొక్క భవిష్యత్తుకు ఎ.ఎస్.ఎం.ఇ. మద్దతులో కీలకమైన భాగం మరియు యు.ఎన్. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది."

"అత్యవసర సామాజిక మరియు పర్యావరణ సవాళ్లను పరిష్కరించే హార్డ్-టెక్ ఆవిష్కర్తలు గణనీయమైన అడ్డంకులను అధిగమించడానికి బాగా సన్నద్ధమవ్వాలి మరియు సామాజిక సంస్థలు అందరికీ మెరుగైన ప్రపంచం కోసం వారి దృష్టిని సాకారం చేసుకునేలా చూసుకోవడానికి మేము దశాబ్దపు అనుభవాన్ని నిర్మించడానికి అంకితభావంతో ఉన్నాము" అని ఎ.ఎస్.ఎం.ఇ. సస్టైనబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఇయానా అరండా, పేర్కొన్నారు. గెలిచిన జట్లు ఇప్పుడు అంతర్జాతీయ ఐషో బూట్‌క్యాంప్‌కు చేరుకుంటాయి, అక్కడ వారు తమ పరిష్కారాలను మెరుగుపరచడంలో మరియు వారి కార్యకలాపాలను స్కేల్ చేయడంలో మరింత మార్గదర్శకత్వం పొందుతారు. వారు ఎ.ఎస్.ఎం.ఇ వారి విస్తరిస్తున్న సామాజిక వ్యవస్థాపకుల ప్రపంచ పర్యావరణ వ్యవస్థలో భాగమవుతారు, అంతర్జాతీయ సహకారాలు, సాంకేతిక భాగస్వామ్యాలు మరియు గొప్ప నిధుల అవకాశాలకు తలుపులు తెరుస్తారు. ఐషో ఇండియా 2025 ముగింపు సమావేశం, భారతదేశం యొక్క శక్తివంతమైన హార్డ్‌వేర్ ఆవిష్కరణ చిత్రాన్ని పెంపొందించడానికి ఎ.ఎస్.ఎం.ఇ. నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ఇంజనీర్లు, పెట్టుబడిదారులు, మార్గదర్శకులు మరియు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చడం ద్వారా, మన కమ్యూనిటీలు ఎదుర్కొంటున్న కొన్ని అత్యవసర సవాళ్లను పరిష్కరించడానికి స్కేలబుల్ పరిష్కారాలను ఎలా అభివృద్ధి చేయవచ్చు మరియు అమలు చేయవచ్చు అనే విషయాన్ని ఈ కార్యక్రమం ప్రదర్శించింది.

ఈ సంవత్సరం ఎడిషన్‌కు తెర పడడంతో, ఇప్పుడు, భారతదేశంలోని అత్యంత తెలివైన హార్డ్‌వేర్ ఆవిష్కర్తల దార్శనికత మరియు చాతుర్యం ద్వారా నడిచే ఆశాజనకమైన సమూనాలను అనుకూల ప్రభావంగా మార్చడం అనే దార్శనికత, తదుపరి దశకు మళ్లింది.